క్లుప్తంగా

వెంకటగిరిలో పలుచోట్ల వర్షం



పొలంలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణం, రూరల్ ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఎండల వేడికి అల్లాడిన ప్రజలు ఉపశమనం పొందారు. ఈదురు గాలులకు బంగారుపేట–3, పొలెంకోట–3, లాలాపేట 3, పాపమాంబపురంలో 3 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పాలకేంద్రం సబ్‌స్టేషన్ పరిధిలోని వెంకటగిరి మున్సిపాలిటీ, వెంకటగిరి రూరల్ ప్రాంతాల్లో సుమారు 5 గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పాడింది. అధికారులు సకాలంలో స్పందించి మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. పలు చోట్లు పూరి గుడెసలు నేలకొరిగాయి.

డక్కిలిలో..

డక్కిలి : మండల కేంద్రమైన డక్కిలి, లింగసముద్రం, నాయుడుపాళెం, సంగనపల్లి, మార్లగుంట తదితర గ్రామాల్లో శుక్రవారం తేలిక పాటి వర్షం కురిసింది. కొద్ది రోజులు నుంచి ఎండ వేడిమి అధికంగా ఉంది. దీంతో ఉక్కపోతకు వృద్ధులు, చంటి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై తేలిక పాటి వర్షం కురిసింది. జనం ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు.

కేంద్ర సాయుధ బలగాల కవాతు



చిల్లకూరు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణలో నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నట్టు చిల్లకూరు ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం చింతవరం, బల్లవోలు, ఏరూరు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఏ గ్రామంలోనూ అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఆయుర్వేద ఆస్పత్రి తనిఖీ



కేంద్ర బృంద సభ్యులను సత్కరిస్తున్న స్థానిక వైద్యులు శేఖర్, తదితరులు

చిల్లకూరు : మండలంలోని మోమిడి గ్రామంలో ఉన్న ఆయుర్వేద ఆస్పత్రిని శుక్రవారం ఎన్ఏబీహెచ్ పరిశీలకులు డాక్టర్ అశోక్‌కుమార్, నోడల్ అధికారి డాక్టర్ వినోద్‌బాబు తనిఖీ చేశారు. రోజుకు ఎంత మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారు, వారికి చేస్తున్న వైద్యం, ఇస్తున్న మందులు తదితరాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గతంలో ఆయుర్వేదంలో ఎన్నో వ్యాధులను శస్త్ర చికిత్స లేకుండా నయం చేసినట్టు దాఖలాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ వైద్యానికి ఆదరణ తగ్గిందని, అందుకే కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేద వైద్యానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. అనంతరం వారిని స్థానిక వైద్యులు కలపాటి శేఖర్ సత్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది రీటా, హైమావతి, యోగా శిక్షకులు సాయిరాం, సునంద, ఏఎన్ఎం హరిత, ఆశా వర్కర్ సుబ్బరత్నమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

గూడూరు రూరల్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఫారం–12కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 5, 6 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్లు అందజేయాలన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వారు తిరుపతి ఎస్వీ క్యాంపస్ స్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు.

వృద్ధులపై అక్కసు ఎందుకు చంద్రబాబు

‘వలంటీర్లు ప్రతినెలా తెల్లవారుజామునే తలుపుతట్టి పింఛన్లు ఇచ్చేవారు. ఐదేళ్లు ఇబ్బంది లేకుండా కాలం వెల్లదీశాము. ఇప్పుడు చంద్రబాబు పుణ్యమా అని రెండు నెలలుగా పింఛను కోసం ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ నెల నగదు బ్యాంకులో వేసినట్టు చెప్పారు. మండు టెండలో పింఛను కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు పడాల్సి వస్తోంది. మీ రాజకీయాల కోసం మాలాంటి వృద్ధులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదు. వృద్ధులు, వికలాంగులపై అంత అక్కసు ఎందుకు చంద్రబాబు అని నిలదీస్తున్నారు. దీని ఫలితం కచ్చితంగా చంద్రబాబు అనుభవించాల్సి వస్తుంది’ అని పలువురు వృద్ధులు శాపనార్థాలు పెడుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రాపూరులోని కెనరా బ్యాంకులో పింఛను కోసం క్యూలో ఉన్న వృద్ధులు

తలుపుతట్టి పింఛన్లు ఇచ్చేవారు



ఈ ఐదేళ్లు వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి తెల్లవారుజామునే తలుపుతట్టి పింఛనుమొత్తం ఇచ్చారు. గత నెలలో సచివాలయం వద్దకు వెళ్లాలని చెప్పారు. ఇప్పుడేమో బ్యాంకులో వేశారని చెబుతున్నారు. ఈ ఎండల్లో బ్యాంకు వద్దకు వెళ్లాలంటే ఎంత కష్టంగా ఉంటుందో చంద్రబాబుకు ఏమి తెలుస్తుంది. అయినా మాలాంటి వాళ్లను ఇబ్బందులకు గురిచేస్తే చంద్రబాబుకు ఏమి వస్తుంది. మా ఉసురు తప్పక తగులుతుంది.

– చల్లా చెంచమ్మ, మల్లమ్మగుడి ప్రాంతం, వెంకటగిరి

చంద్రబాబు పాలన మళ్లీ వచ్చిందా అంతే..



గతంలో చంద్రబాబు పాలనలో పింఛను కోసం క్యూ లో నిలబడాల్సి వచ్చేది. ప్రస్తుతం మళ్లీ ఆఫీసులు, బ్యాంకుల వద్దకు వెళ్లాలని చెబుతున్నారు. చంద్రబాబు పాలనను తలపిస్తోంది. జగన్ మనుమడు వృద్ధులు, వికలాంగులు సుఖంగా ఉండాలని వలంటీర్లను ఇంటికి పంపించాడు. ఇంట్లో మంచం వద్దనే పింఛను ఇచ్చాడు. పేదలకు మంచి చేస్తున్న జగన్ మీద కోపంతో చంద్రబాబు ఇలా చేస్తున్నాడు.

– కె.వజ్రమ్మ, శివాలయం వీధి, వెంకటగిరి

ఎండలో నడుచుకుంటూ వచ్చా



పింఛన్ కోసం తిన్నెలపూడి నుంచి కోట సిండికేట్ బ్యాంక్‌కు ఎర్రటి ఎండలో నడుచుకుంటూ వచ్చాను. ఇక్కడ అడిగితే డబ్బులు బ్యాంక్‌లో జమకాలేదని, సచివాలయం వద్దకు వెళ్లాలని చెప్పారు. మళ్లీ ఎండలోనే నడిచి వెళుతున్నాను. చంద్రబాబు మాలాంటి వాళ్లకు ఎందుకు ఇంత ఇబ్బందికి గురిచేయడం. వలంటీర్లు 1వ తేదీన తెల్లవారుజామునే ఇంటికి తెచ్చి పింఛను ఇచ్చేవాళ్లు. చంద్రబాబుకు ఓటేస్తే ఇంకెన్ని బాధలు పడాల్సి వస్తుందో.

– కస్తూరయ్య, తిన్నెలపూడి, కోట మండలం

ఓటుతో చంద్రబాబుకు బుద్ధి చెబుతాం



మేము ఎండలో ఇలా పింఛన్ కోసం తిరగడానికి చంద్రబాబే కారణం. బ్యాంక్‌లో పడిన డబ్బులు తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నాం. జగన్ దయతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ తీసుకుంటూ వచ్చాము. గతంలోను చంద్రబాబు పింఛను ఇచ్చినంత కాలం వృద్ధులను ఇబ్బంది పెట్టాడు. మాకు కష్టాలు తప్పాలంటే జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలి. మాకు తెలిసిన వాళ్లందరికీ చెప్పి జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లేయిస్తాం.

– సుధాకర్‌రెడ్డి, జరుగుమల్లి, కోట మండలం

మా ఉసురు తగులుతుంది బాబు



పండుటాకులకు కష్టం రాకూడదని నా మనుమడు జగన్ వలంటీర్లతో ఇంటికే పింఛను పంపించాడు. ఇప్పుడు చంద్రబాబు కుట్రపన్ని బ్యాంకులు, సచివాలయాల చుట్టూ తిరిగేలా చేశాడు. సచివాలయానికి పోతే కలువాయి బ్యాంక్‌లో పడిందన్నారు. అక్కడి పోతే డబ్బు పడిందో లేదో తెలియడంలేదు. ఈ వయసులో మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది.

– దేవరకొండ అంకమ్మ, కుల్లూరు, కలువాయి

వస్తుందో రాదో..!



నేను పెంచలకోనలో కూతురు వద్ద ఉంటున్నా. ప్రతి నెలా వలంటీర్ నాకు ఇంటి వద్దకు వచ్చి పింఛను ఇచ్చేవాడు. ఇప్పుడు బ్యాంక్ ఖాతాలో వేశామన్నారు. కలువాయిలో బ్యాంకులో అడిగితే పడలేదన్నారు. ఏం చేయాలో తెలయడం లేదు. ఇలాంటి పరిస్థితి తెచ్చిన చంద్రబాబుకు గుణపాఠం తప్పదు. మరోమారు జగన్ ముఖ్యమంత్రి అయితేనే మాకు ఇంటి వద్దనే పింఛను అందుతుంది.

– మద్దెల పద్మావతి, కలువాయి

పార్టీ గెలుపు కోసం సమష్టిగా పనిచేద్దాం



వాకాడులో మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

చిల్లకూరు : వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం సమష్టిగా పనిచేద్దామని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శుక్రవారం సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డితో కలిసి చిల్లకూరులో నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకుందామన్నారు. ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కొంతమంది పార్టీకి దూరంగా ఉన్నారని తెలిపారు. కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అనంతరం గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు మల్లు విజయకుమార్‌రెడ్డి, వాయిగండ్ల నాగరాజు, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు నందవరం సుబ్బారావు, మాజీ సర్పంచ్, న్యాయవాది కోకోలు చంద్రశేఖర్, ఆళ్ల రాజేష్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రమణారెడ్డి, గురునాథం, చల్లా అంకయ్య, సురేష్, వీరయ్య, అరుణ్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూటకో పార్టీని మారే వారిని నమ్మొద్దు



చిల్లకూరులో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్

వాకాడు: పూటకో పార్టీని మారే వ్యక్తులను నమ్మొద్దని, వారి వలన ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం జరగదని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శుక్రవారం వాకాడు పార్టీ కార్యాలయంలో తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు, వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశమయ్యారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. తీరప్రాంత గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు. పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీగా గురుమూర్తి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

నీరు–చెట్టు నిధులు మింగేశారు

- టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ బాగోతం
- ఇరిగేషన్ శాఖలో భారీగా అక్రమాలు

సాక్షి టాస్క్‌ఫోర్స్ (తిరుపతి) : వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ అండదండలతో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లగా ప్రజాధనాన్ని దోచుకుతిన్నారు. బినామీ కాంట్రాక్టర్‌గా అవతారమెత్తి రూ.కోట్లు జేబులో వేసుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన కె.రామకృష్ణ వివిధ పనుల్లో కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను వేధించినట్టు విమర్శలు ఉన్నాయి. రైల్వే పనుల్లో ఎల్లో ట్యాక్స్ కోసం ప్రయత్నించి గతంలో భంగపడి తన స్థాయిని దిగజార్చుకున్నారు. అంతకుముందు పెంచలకోన – ఏర్పేడు జాతీయ రహదారి నిర్మాణంలో ముడుపులు తీసుకున్నారన్న విమర్శలు కూడా ఆయనపై ఉన్నాయి. ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన తన స్థాయిని మరిచిపోయి ప్రతి పనిలోనూ వాటా ఇవ్వాల్సిందేనని కాంట్రాక్టర్లతో బేరం కుదుర్చుకునేవారు. ఆయన అండదండలతో పచ్చనేతలు కూడా వెంకటగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ సొమ్మును యథేచ్ఛగా స్వాహా చేసినట్టు ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు.

ఇరిగేషన్ శాఖలో భారీగా అక్రమాలు

2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండో ఏట నుంచి తెలుగు తమ్ముళ్లు దోపిడీకి తెరతీశారు. రైతుల స్థితిగతులు మెరుగుపరిచేందుకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.100 కోట్లతో పనులు చేశారు. అందులో నాటి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆయన అనచురులు పలు అక్రమాలకు పాల్పడి రూ.కోట్లు స్వాహా చేసినట్టు అప్పట్లో పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా చెక్ డ్యామ్‌లు, చెరువు కట్టల తూముల నిర్మాణం, సప్లయి ఛానళ్ల పూడికతీత పనులను నాసిరకంగా చేసి రూ.కోట్లు దోచుకున్నారు. అవసరంలేని చోట కూడా చెక్ డ్యామ్‌లు నిర్మించి భారీగా ప్రభుత్వ సొమ్మును జేబుల్లోకి వేసుకున్నట్టు ప్రజలే ఆరోపిస్తున్నారు. కొంతమంది కాంట్రాక్టర్‌లు వెలుగొండ కొండలు నుంచి వచ్చే సప్లయి ఛానళ్ల పనులు తూతూమంత్రంగా చేపట్టినట్టు గతంలో ఆరోపణలు విన్పించాయి.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- 5వ బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు సరఫరాకు ప్రత్యేక చర్యలు
- మోసం చేయడం బాబు నైజం
- వెన్నుపోటు బాబును ఇంటికి పంపిద్దాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

బాలాయపల్లి(సైదాపురం) : ప్రజలకు మంచి చేయాలన్న తపన ఉన్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం బాలాయపల్లి మండలంలోని కోనంగుంట, చిలమనూరు, సంగవరం, కోటంబేడు, భైరవరం, మల్లెమాల, పెరిమిడి పంచాయతీల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి ప్రజలు మన్నలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోనూ అభూత కల్పనలు లేకుండా తాను చేయగలిగినవే నిజాయితీగా ప్రకటించారని వివరించారు. చంద్రబాబులా గాలిలో మేడలు కట్టలేదని చెప్పారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థల ద్వారా నేరుగా ఇంటి వద్దకే పరిపాలనను అందించారని గుర్తు చేశారు. అవ్వాతాతలు, వికలాంగులకు ఇబ్బంది లేకుండా ఇంటి వద్దే పింఛన్లు ఇచ్చారని తెలిపారు. ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని చంద్రబాబు కక్షగట్టి ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయించి వలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్నారని, దీంతో వృద్ధులు, వికలాంగులు ఎర్రటి ఎండలో పింఛన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు.

5వ బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో వెంకటగిరిలో పలు అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు. బాలాయపల్లి మండలం కోటంబేడు వద్ద ఉన్న 5 బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చిలమనూరు, సంగవరం, కోటంబేడు, మల్లెమాల గ్రామాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తనను ఆదరిస్తే నేదురుమల్లి రాజకీయ వారసుడిగా నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలించాలని కోరారు. అనంతరం సంగవరం గ్రామానికి చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి అకాల మృతికి సంతాపం ప్రకటించి ఆయన సతీమణి మునిరత్నమ్మ, కుమారుడు సాయి కుమార్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, మహిళా విభాగం అధికార ప్రతినిధి దేవికాచౌదరి, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి రెడ్డి, గోపాల్‌యాదవ్, రామ్మూర్తియాదవ్, చిల్లకూరు సురేంద్రరెడ్డి, అమావస్య సురేష్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రమేష్‌రెడ్డి, రంగనాథం, కాసరం నీలకంఠం, గుడి ధనుంజయ, వెంకటరెడ్డి, రాజారెడ్డి, పెంచలయ్య, గున్నయ్య, గురుస్వామినాయుడు, శేషారెడ్డి పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం...

డక్కిలి: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శనివారం డక్కిలి మండలంలోని నడింపల్లిలో ప్రచారం చేయనున్నట్టు మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



గూడూరు రూరల్ : మాట్లాడుతున్న చేవూరు విజయమోహన్‌రెడ్డి



విందూరులో ప్రచారం చేస్తున్న మహేంద్రరెడ్డి

గూడూరు రూరల్ : పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్ కోరారు. ఆయన శనివారం గూడూరు 5వ వార్డులో ప్రచారం చేశారు. ముస్లిం రిజర్వేషన్‌ను ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. చంద్రబాబును నమ్మొద్దన్నారు. 5వ వార్డు నాయకులు జలీల్, యస్దాని, తదితరులు పాల్గొన్నారు. రాణీపేటలో వార్డు ఇన్‌చార్జి అల్తాఫ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

విందూరులో ఇంటింటి ప్రచారం

ఎంపీటీసీ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి విందూరులో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. మాజీ సర్పంచ్ కొండా కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శివకోటారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కొండా నారాయణ, పుష్పాల రామ్మూర్తి, గడ్డం ఈశ్వర్‌రెడ్డి, షేక్ మస్తాన్ సాహెబ్, బడే సాహెబ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం

పేదలకు మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి కోరారు. ఆయన ధూర్జటి నగర్, సాధుపేట ప్రాంతాల వైఎస్సార్ సీపీ నేతలతో సమావేశమయ్యారు. నాసిన నాగులు, కోదండరామయ్య, విజయ్, బిక్కు సాహెబ్, కుమార్, మాజీ కౌన్సిలర్ రమీజా, బాబు, అహ్మద్ పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

కోట: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్ రెడ్డి, నేదురుమల్లి హరీష్‌చంద్రారెడ్డి తెలిపారు. వారు శుక్రవారం జరుగుమల్లి, విద్యానగర్‌లోని ఎన్టీఆర్ గిరిజన కాలనీ, చెందోడు, వంజివాక, ఉచ్చూరివారిపాళెం, చీకళ్లదిబ్బలో ప్రచారం చేశారు. కస్తూరయ్య, రామయ్య, బుజ్జయ్య, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, పరంధామరెడ్డి, శేషురెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు పట్టణంలో: వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు కొడవలూరు ధనుంజయరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ శుక్రవారం గూడూరులోని 17వ వార్డులో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. మాజీ కౌన్సిలర్లు కృష్ణప్రసాద్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జులు రూపేష్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, ఉదయ్ కుమార్, అజీజ్‌ఖాన్, అశోక్‌రెడ్డి, మురళి, కుమార్, రఫి, ముని, సాయి, కోదండ రామయ్య, ప్రశాంత్, సుజన, తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం చిల్లకూరులో ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కొట్టు అశోక్, మల్లి రమేష్, కమ్రుద్దీన్, అనుదీప్, అనురాధ, నారయ్య, మాధవయ్య, వెంకటేశ్వర్లు, వీర రాఘవయ్య, సత్య, ఎస్‌కే హసీన్, రాదయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 60 కుటుంబాల చేరిక



నెల్లటూరులో పార్టీలో చేరిన వారితో జెడ్పీటీసీ యామిని, మహేంద్రరెడ్డి



పార్టీలో చేరిన వారితో మేరిగ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగనన్నకు టీడీపీ నేతలు, కార్యకర్తలు మద్దతు ఇస్తున్నారు. పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. గూడూరు రూరల్ పరిధిలోని నెల్లటూరులో శుక్రవారం జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నేత, మాజీ సర్పంచ్ మొండెం బుజ్జమ్మతోపాటు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం గ్రామంలోని మూడు బూత్‌ల నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌చార్జిలు, రాజీనామా చేసిన వలంటీర్లతో సమావేశమై వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాసులు, సుధాకర్, కామేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ యువనేత మండ్ల సురేష్‌బాబు ఆధ్వర్యంలో గూడూరు పట్టణం ఇందిరానగర్‌కు చెందిన బుజ్జా పెంచలయ్య ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చూసి ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కె.హరయ్య, హరిప్రసాద్, రమణమ్మ, పెంచల్‌రెడ్డి, రాజేష్, భాస్కర్, రాజయ్య, రామకృష్ణ, శ్రీనివాసులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధం



23వ వార్డులో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : మే 13న జరిగే ఎన్నికల్లో సీఎం జగనన్నను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన శుక్రవారం గూడూరు రెండవ పట్టణం 23వ వార్డులో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి గూడూరు ఎమ్మెల్యేగా తన తండ్రి మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, నాసిన నాగులు, మాజీ కౌన్సిలర్ బాలిబోయిన రమేష్, వార్డు ఇన్‌చార్జులు మండ్ల సురేష్ బాబు, రాజేష్‌కుమార్, మగ్దూం, కాలే షా, ఆల్తాఫ్, బాబు, సురేష్, సుప్రియ, సుజన, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం



చాగణంలో ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

సైదాపురం/వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఆమె శుక్రవారం సైదాపురం మండలంలోని చాగణం, ఊటుకూరు, జోగిపల్లి, పెరుమాళ్లపాడు, పొక్కందల, వెంకటగిరి పట్టణంలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఆమెకు చాగణంలో కె.సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాసులు యాదవ్, గంగయ్య, చిరంజీవి, ఊటుకూరులో వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, మల్లికార్జున్‌గౌడ్, శేఖర్‌గౌడ్, విశ్వనాథ్, పోసిన మల్లి, ప్రసాద్, షాకీర్, లోకేష్, జోగిపల్లిలో జి.నారాయణ, ఆదూరు భాస్కర్, గిరిబాబు, శాంతకుమార్, సిద్దలయ్య, భాస్కర్‌రాజు, పెరుమాళ్లపాడులో బట్టాకృష్ణయ్య, కనకరాజు, రామయ్య, మోడిబోయిన కృష్ణయ్య, తాళ్లూరు రమణయ్య ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వి.ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు కె మోహన్‌రావు, రామ్‌గోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, అబ్బిరాజు, యోగిరాజు, ఊటుకూరు సర్పంచ్ సర్వేపల్లి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: జెడ్పీటీసీ అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కలువాయిలో ప్రచారం చేశారు. తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కష్టారెడ్డి, సర్పంచ్ దేచూరు పెంచలమ్మ, గోపిదేశి రమణయ్య, షేక్ జిలానీ పాల్గొన్నారు.

జగనన్నను సీఎంగా చేసుకుందాం



మాట్లాడుతున్న సర్వజ్ఞకుమార యాచేంద్ర

వెంకటగిరి(సైదాపురం) : ప్రజలు మేలు కోరే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞ కుమార యాచేంద్ర తెలిపారు. ఆయన శుక్రవారం రాజా ప్యాలెస్‌లో వెంకటగిరి రూరల్ మండలంలోని పారవోలు, సిద్ధవరం పంచాయతీలకు చెందిన ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ చుట్టూ ఉన్న భూములనుతన అనుచరులకు కట్టబెట్టారని ఆరోపించారు. ప్రస్తుతం అమరావతిలో కూడా భూకుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపించారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వెంకటగిరికి చేసిన మంచి ఏమీ లేదన్నారు. మస్తాన్‌యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబును నమ్మితే నట్టేట మునగాల్సిందేనన్నారు. గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రూరల్ అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు సదారెడ్డి, ఎంఎ నారాయణ, ఆవుల వెంకటేశ్వర్లు, కావేరి పాకం రమేష్, శ్రీనివాసులు, కోటేశ్వరరెడ్డి, ఆనందయ్య, వెంకటేష్, సుబ్బయ్య, పెంచలయ్య, శివయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఓజిలి: మండలంలోని కొత్తచెరువు గ్రామంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని చెప్పారు.

ఓటును అమ్ముకోవద్దు



ప్రచారం చేస్తున్న సంస్థ ప్రతినిధులు

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం జై భారత్ సంస్థకు చెందిన ప్రతినిధులు ఓటును అమ్ముకోవద్దంటూ ప్లకార్డులతో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆ సంస్థకు చెందిన సమన్వయ కర్తలు పిట్ల శ్రీనివాస్, రాజమణి గ్రామాల్లో స్థానికులతో కలసి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటును డబ్బుకు మద్యంకు అమ్ముకోవద్దని ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకోవాలంటూ కరపత్రాలను పంపిణీ చేశారు.

ఇంటింటికీ ప్రచారం

సూళ్లూరుపేట రూరల్ : పట్టణ సమీపంలోని కస్సారెడ్డి పాళెంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని శుక్రవారం ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, నరేష్, సురేష్, మణికంఠ, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

15న ఉచిత ఖత్నా

సూళ్లూరుపేట రూరల్ : పట్టణంలోని అక్బరియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ముస్లింల పిల్లలకు ఉచిత ఖత్నా(ఒడుగులు) నిర్వహించనున్నట్లు మసీదు కమిటీ సభ్యులు ఎంఏ మాలిక్, ఎస్‌కే అజీజ్ తెలిపారు. 15వ తేదీ ఉదయం 7గంటల నుంచి అక్బరియా మసీదు షాదీ మంజిల్‌లో ఈ ఖత్నా ఉంటుందన్నారు. పేర్ల నమోదుకు 99491 54145, 99663 95315ను సంప్రదించాలని కోరారు. ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

డీవీ సత్రంలో టీడీపీ ప్రచారం



ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

దొరవారిసత్రం: దొరవారిసత్రం, కుప్పారెడ్డి పాళెం తదితర గ్రామాల్లో శుక్రవారం టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ అభ్యర్థి నెలవల విజయ్‌శ్రీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాఘవయ్య, కృష్ణమూర్తి, ఉదయ్‌కుమార్, హరి పాల్గొన్నారు.

డక్కిలిలో తేలికపాటి వర్షం

డక్కిలి : మండల కేంద్రమైన డక్కిలి, లింగసముద్రం, నాయుడుపాళెం, సంగనపల్లి, మార్లగుంట తదితర గ్రామాల్లో శుక్రవారం తేలికపాటి వర్షం కురిసింది. కొద్ది రోజులు నుంచి ఎండ వేడిమి అధికంగా ఉంది. దీంతో ఉక్కపోతకు వృద్ధులు, చంటి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై తేలిక పాటి వర్షం కురిసింది. జనం ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు.

కేంద్ర బలగాల కవాతు

చిల్లకూరు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణలో నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నట్టు చిల్లకూరు ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం చింతవరం, బల్లవోలు, ఏరూరు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఏ గ్రామంలోనూ అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఆయుర్వేద ఆస్పత్రి తనిఖీ



కేంద్ర అధికారులను సత్కరిస్తున్న వైద్యులు

చిల్లకూరు : మండలంలోని మోమిడి గ్రామంలో ఉన్న ఆయుర్వేద ఆస్పత్రిని శుక్రవారం ఎన్ఏబీహెచ్ పరిశీలకులు డాక్టర్ అశోక్‌కుమార్, నోడల్ అధికారి డాక్టర్ వినోద్‌బాబు తనిఖీ చేశారు. రోజుకు ఎంత మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారు, వారికి చేస్తున్న వైద్యం, ఇస్తున్న మందులు తదితరాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గతంలో ఆయుర్వేదంలో ఎన్నో వ్యాధులను శస్త్ర చికిత్స లేకుండా నయం చేసినట్టు దాఖలాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ వైద్యానికి ఆదరణ తగ్గిందని, అందుకే కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేద వైద్యానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. అనంతరం వారిని స్థానిక వైద్యులు కలపాటి శేఖర్ సత్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది రీటా, హైమావతి, యోగా శిక్షకులు సాయిరాం, సునంద, ఏఎన్ఎం హరిత పాల్గొన్నారు.

చంద్రబాబూ.. ఈ పాపం ఊరికే పోదు

- శాపనార్థాలు పెడుతున్న అవ్వాతాతలు
- బ్యాంకుల వద్ద పింఛనుదారుల పడిగాపులు

సూళ్లూరుపేట : ఐదేళ్ల నుంచి ఇంటి వద్దే అందుకుంటున్న పింఛన్లను చంద్రబాబు ఎన్నికల కమిషన్ ద్వారా అడ్డుకున్నారు. వలంటీర్లపై అక్కసుతో ఈసీకి ఫిర్యాదు చేయడంతో వారి సేవలను నిలిపివేసింది. ఫలితంగా పండుటాకులు పింఛన్ కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో గత నెల సచివాలయాల వద్ద పింఛన్లు అందించడంతో కాస్త ఓపికతో నిరీక్షించి అయినా పింఛను డబ్బులు చేతికందాయి. అయితే అవ్వాతాతలు సుఖంగా ఉండడం చంద్రబాబుకు నచ్చలేదు. ఫలితంగా మరోసారి ఈసీకి ఫిర్యాదు చేసి పింఛనుదారుల ఖాతాల్లో పింఛను సొమ్ము జమ చేయాలంటూ ఈసీ ద్వారా ఆదేశాలు ఇప్పించారు. విధిలేక ప్రభుత్వం ఈ సారి పింఛను మొత్తాలను బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అయితే ఎక్కడో మండల కేంద్రాల్లో ఉన్న బ్యాంకులకు వెళ్లలేక వృద్ధులు, దివ్యాంగులు నానా అగచాట్లు పడుతున్నారు. ఆటోల్లో, బస్సుల్లో చార్జీలు పెట్టుకుని అక్కడికి వెళ్లినా ఫలితం దక్కలేదు. బ్యాంకు ఖాతాలు చాలా వరకు వినియోగంలో లేకపోవడం, బ్యాంకుల్లో సర్వర్లు పనిచేయకపోవడం వంటి కారణాలతో ఇప్పటికీ పింఛను వారిచేతికందడం లేదు. ఈ మండుటెండల్లో వారు పింఛన్ కోసం పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అయితే దీనికి కారణమైన చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్నారు.



సూళ్లూరుపేట: ఎస్‌బీఐ వినియోగదారుల కేంద్రానికి పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు



తడకుప్పంలో పింఛను కోసం బ్యాంకుకు వెళ్లి వస్తున్న లబ్ధిదారులు

చంద్రబాబు దుర్మార్గుడు



నా వయస్సు 60 ఏళ్లు. కాళ్ల నొప్పులతో బాధపడుతున్నా. ఐదేళ్లుగా ఒకటో తేదీన వలంటీర్ ఇంటికే వచ్చి ఇచ్చేవారు. ఇప్పుడు దుర్మార్గుడైన చంద్రబాబు చేసే కుట్ర రాజకీయాల వల్ల ఇప్పుడు నానా అగచాట్లు పడుతున్నాం. పోయిన నెలలో ఇబ్బంది పడ్డాను. ఈ నెలలో నాకు వచ్చే మూడు వేలు బ్యాంక్‌లో వేయడంతో ఆ నగదు తీసుకోవడానికి రెండు రోజుల నుంచి తిరుగుతున్నా. ఇక్కడ చూస్తే జనాలు సందులేకుండా వున్నారు. మళ్లీ ఈరోజు వచ్చి అందరినీ బతిమాలి రాయించుకున్నాను. – ఎస్‌కే సాకీర్ బీ, సూళ్లూరుపేట

బాబుకు పుట్టగతులుండవ్



ప్రతి నెలా మొదలు తేదీకే పింఛన్ ఎటువంటి కష్టం లేకుండా ఇంటివద్దనే తీసుకున్నా. ఐదేళ్లుగా వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు చేసిన తప్పుడు పనుల వల్ల ఇప్పుడు బ్యాంకులో వేశారు. అది తీసుకోవడానికి ఈ జనాల మధ్య రెండు రోజులు పట్టింది. ఈ వయస్సులో మమ్మల్ని ఇట్లా ఉడకాడిస్తున్న చంద్రబాబు పుట్టగతులు లేకుండా పోతాడు. అప్పుడు పింఛన్ తీసుకోవడానికి ఇలాంటి కష్టాలుపడుతుంటే, జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక పింఛను మా ఇంటికే పంపించాడు. – కె.నాగయ్య, సూళ్లూరుపేట

నాలుగువేలు ఇస్తాడట



రెండు నెలల ముందు వరకు వలంటీర్లు ఇంటికే వచ్చి రూ.3 వేలు పింఛన్‌ను ఇచ్చేవారు. ఇలాంటి వలంటీర్లపై కక్షగట్టి వారిని తమకు దూరం చేసి చంద్రబాబు ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పింఛన్ కోసం బ్యాంకులు వద్ద పడిగాపులు కాసే పరిస్థితి తీసుకొచ్చాడు. ఈ చంద్రబాబు అధికారంలోకి వస్తు రూ.4వేలు పింఛన్ ఇస్తామని కల్లబొల్లిమాటలు చెబుతున్నారు. జనాల్ని ఎన్ని సార్లు ఏమార్చుతారు? ప్రజలు సుఖంగా ఉంటే చంద్రబాబు ఓర్చుకోలేరు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆయనకు సంతోషం. – రామసుబ్బయ్య, బత్తలాపురం, ఓజిలి మండలం

మాగోడు తగులుతుంది



ఐదేళ్లపాటు వలంటీర్లు ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఇది చూసి తట్టుకోలేని చంద్రబాబు కడుపుమంటతో మాకు అన్యాయం చేశాడు. ఆయన హయాంలో అసలు మాకు పింఛనే ఇవ్వలేదు. జగన్‌పింఛను నేరుగా ఇంటికే వచ్చి ఇస్తాఉంటే కూడా మనసొప్పలేదు. మా గోడు చంద్రబాబుకు తగులుతుంది. ఇంట్లోనుంచి కదల లేని నేను తడలో ఉండే బ్యాంకుకు వెళ్లి పింఛను ఎలా తెచ్చుకోవాలయ్యా. ఈ ఎండల్లో నేను ఒంటరిగా బ్యాంకుకు వెళ్లి, ఆ జనం మధ్యలో పింఛను తీసుకుని తిరిగి ఇంటికి చేరగలనా..? – గునపాటి కిష్టయ్య, కాదలూరు ఎస్‌టీ కాలనీ, తడ మండలం

మా శాపాలు తగులుతాయి



వలంటీర్లతో ఇంటి వద్దకు పింఛన్‌లు ఇవ్వకుండా కుట్రలు పన్నిన చంద్ర బాబుకు మా శాపనార్థాలు తప్పక తగులుతాయి. నాకు రెండు కళ్లు కనిపించవు. నా పింఛన్ మొత్తాన్ని తీసుకెళ్లి బ్యాంక్‌లో జమ చేశారు. ఆ డబ్బు తీసుకునేందుకు రెండు రోజులుగా అవస్థలు పడుతున్నాను. బ్యాంక్ వద్ద క్యూలో నిలుచుకుని చివరకు వరకు వెళ్లి సరికి బ్యాంక్ పాస్‌బుక్ లేదని డబ్బు ఇవ్వలేదు. మాకు ఈ దుస్థితి కల్పించిన వారందరూ నాశనమైపోతారు. మళ్లీ మా జగనే సీఎం అవుతాడు. పింఛన్ ఇంటికే పంపిస్తాడు. – తుమ్మల గుంట గణేష్, నాయుడుపేట

మూడు రోజులైనా ఇవ్వలేదు



చంద్రబాబునాయుడు వికృతి చేష్టల వలనే మాకు ఇన్ని కష్టాలు వచ్చి పడ్డాయి. జగన్ ప్రభుత్వం ఎంతో చక్కగా వలంటీర్ల ద్వారా ఇంటికి వచ్చి అందజేసింది. ఎక్కడ జగనకు మంచి పేరు వస్తుందో అని ఈ దుర్మార్గుడు ఇలా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాడు. వలంటీర్లు లేకుండా చేసి మా పొట్ట కొట్టాడు. మండుతున్న ఎండలో బ్యాంకుకు వచ్చి క్యూలో నిలబడలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పింఛన్ ఖాతాలో వేసి మూడు రోజులైంది. అయినా చేతికి తీసుకోవడానికి అవస్థలు పడుతున్నాం. – బద్ది గంగమ్మ, అక్కరపాక గ్రామం

మా పైనా కక్ష సాధింపులా



పక్షవాతం వచ్చి గత పదేళ్లుగా నడవలేక ఇబ్బంది పడుతున్నా. నాలాంటి వారు ఎంతో మంది పింఛన్‌పైనే ఆధారపడి బతుకుతున్నారు. ఐదేళ్లుగా వలంటీర్లు మా ఇంటికే వచ్చి పింఛను ఇచ్చారు. ఇది తట్టుకోలేని చంద్రబాబు ఫిర్యాదులు చేసి మమ్మల్ని అగచాట్లపాలు చేశాడు. మాలాంటి వారిపై చంద్రబాబు కక్ష సాధించడం దుర్మార్గం. ఈ పింఛన్ రూ.100 ఆటో బాడుగ చెల్లించి తెచ్చుకోవాల్సివస్తుంది. ఈ పింఛన్ రాకుంటే ప్రతి నెలా మందులు ఎలా తీసుకోవాలి. మా జగన్ మళ్లీ వస్తే పింఛను ఇంటికే పంపిస్తాడు. – బిజ్జాయి శ్రీనివాసులరెడ్డి, కృష్ణాపురం

మట్టికొట్టుకుపోతాడు



ఒకటో తేదీన ఇంటికి పింఛన్ పింపించాడు మహానుభావుడు మా జగను. ఐదేళ్ల నుంచి ఎలాంటి కష్టం రానీయకుండా చూసుకున్నాడు. ఇప్పుడు ఈ పాపిష్టి చంద్రబాబు ఫిర్యాదు చేసి మమ్మల్ని నానా హింస పెడుతున్నారు. ఇంత పాపానికి ఒడిగట్టిన ఈ చంద్రబాబు మట్టికొట్టుకు పోతాడు. మండుటెండలో నడవలేని స్థితిలో వాకర్‌తో వెళ్లి నరక యాతన పడుతున్నా. ప్రతి నెలా ఇంటి వద్దకే పంపించిన జగనయ్య చల్లగుండాలి. ఈ చంద్రబాబుకు మా ముసలోళ్ల ఉసురు తప్పకుండా తగులుతుంది. – ఇమ్మడిశెట్టి పద్మమ్మ, నాయుడుపేట



బ్యాంకులో అవస్థలు పడుతున్న వృద్ధులు



డీవీ సత్రంలోని కెనరా బ్యాంకులో క్యాష్ కౌంటర్ వద్ద బారులు తీరిన పింఛన్‌దారులు

మా ఉసురుతగలకుండా పోదు



ఈ వయసులో మమ్మల్ని కష్టాలపాలు చేసిన చంద్రబాబుకు మా ఉసురు తగలకుండా పోదు. జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ నేరుగా ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చి వెళ్లేవారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని చంద్రబాబు మా జీవితంతో ఆడుకుంటున్నాడు. మా గ్రామం నుంచి 3 కిలో మీటర్లు దూరంలో ఉన్న కురుగొండ ఏపీజీబీ బ్యాంక్‌కు వెళ్లి పింఛన్ తీసుకోవాలి. అక్కడ జనం సందులేదు. ఎన్నిసార్లు ఇలా తిరగాలో ఏమో తెలియలేదు. వలంటీర్ల సేవలను మరచిపోలేము. – మేకల బుజ్జమ్మ, మానమాల, ఓజిలి మండలం

ఆటోలో వెళ్లాల్సి వచ్చింది



ఎవరూ లేకపోవడంతో కాదలూరు నుంచి బాడుగ ఆటోలో తడకు వెళ్లా. బ్యాంకు దగ్గర అక్కడ ఇక్కడ తిరిగి మధ్యాహ్నానికి డబ్బులు తీసుకునేందుకు కావాల్సిన కాగితం రాయించుకుని లైన్లో వెళ్లా. తీరా డబ్బిచ్చే ఆయన నీ అకౌంట్లో డబ్బులు లేవన్నారు. ఏం చెయ్యాలో తెలియక ఎక్కడ నీరసంతో పడిపోతానేమో అన్న భయంతో ఉసూరు మంటూ ఇంటికి తిరిగి వచ్చా. ఐదేళ్లుగా ఈ అగచాట్లు లేవు. పేదలు సుఖంగా ఉంటే తట్టుకోలేని చంద్రబాబు మా జీవితంతో ఆడుకుంటున్నాడు. – బండి చెచురామయ్య, కాదలూరు ఎస్‌టీ కాలనీ, తడ మండలం

కిలివేటి సంజీవయ్యను మరోసారి ఆశీర్వదించండి



ప్రచారంలో కిలివేటి దివిజ, కటకం దీపిక

నాయుడుపేటటౌన్: సూళ్లూరుపేట వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను మరోసారి ఆశీర్వదించాలంటూ కిలివేటి కుమార్తె దివిజ, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక కోరారు. వారు శుక్రవారం వార్డు కౌన్సిలర్ సాధు శాంతి, మోహన్‌తో పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కటకం జయరామయ్య, కరింభాయి చెంచయ్య, కలికి మాధవ రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, ఈశ్వరవాక పద్మనాభరెడ్డి, పాపాడి చంద్రా రెడ్డి, పోట్లాపూడి రాజేష్, దార రవి, జీ సిద్దయ్య, మహిళ రాష్ట్ర కార్య దర్శి రత్నశ్రీ, పడగాల శివ ప్రదీప్, తేజ రెడ్డి, ముస్లీం మైనారిటీ నాయకులు షేక్ రహమతూల్లా, కింగ్స్‌వే జీలాని, కౌన్సిలర్ రాయపు సరితా, కన్మణీ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు


సూళ్లూరుపేట : జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులకు, అత్యవసర సర్వీస్ శాఖలు, వీడియో గ్రాఫర్లు, డ్రైవర్లు, 12, 12డీ సమర్పించిన వారికోసం ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 5, 6 తేదీల్లో ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఏ నియోజకవర్గంలో అయితే ఓటుందో, ఆ నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధన 18ఏ ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే ఉద్యోగులు తప్పనిసరిగా ఫెసిలిటేషన్ కేంద్రంలోని డ్రాప్‌బాక్స్‌లోనే వేయాలని కోరారు. గూడూరు నియోజకవర్గానికి సంబంధించి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్, సూళ్లూరుపేట నియోజకవర్గానికి సంబంధించి శ్రీహరి కోట రోడ్డులోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించి విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ, హ్యుమానిటీస్ బ్లాక్–1, తిరుపతి, తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించి స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల, సత్యవేడు నియోజకవర్గానికి ఎంపీడీఓ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగించుకోవాల్సి వుంటుంది.

తెలంగాణలో నివాసం.. ఏపీ ప్రజలపై విషం

- కరోనాకు భయపడి హైదరాబాద్‌లో దాక్కొన్న ప్రతిపక్షాలు
- అదే సమయంలో ఇంటింటికీ వైద్యులను పంపిన జగనన్న
- ఫ్యాను గుర్తుకు ఓటేసి, మళ్లీ సంక్షేమ పాలన తెచ్చుకుందాం
- ప్రచారంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే సంజీవయ్య



పెళ్లకూరు : ఎన్నికల ప్రచారం చేస్తున్న సంజీవయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు



ప్రచారంలో భాగంగా ప్రజలకు నమస్కరిస్తున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే సంజీవయ్య

పెళ్లకూరు: తెలంగాణలో నివాసం ఉంటూ ఏపీ ప్రజలపై విషం చిమ్ముతున్న ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. వారు మండలంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ, కరోనా సమయంలో ఒక ప్రతిపక్ష నాయకుడు కూడా ఇక్కడ కనిపించలేదని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కల్యాణ్‌తో సహా అందరూ కరోనాకు భయపడి హైదరాబాద్‌లో దాక్కుంటే, సీఎం వైఎస్ జగన్ మాత్రం ఇంటింటికీ వైద్యులను పంపించి పేదల ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో వచ్చి వలంటీర్ల సేవలను అడ్డుకుని, వృద్ధులను, దివ్యాంగులను అవస్థలపాలు చేశారని మండిపడ్డారు. వీరందరూ తెలంగాణలో కూర్చుని, ఇంటి వద్దనే పథకాలు అందుకుంటున్న ఏపీ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. అవ్వాతాత, అమ్మా, నాన్న, అక్కాచెల్లీ, అన్నాతమ్ముడు అందరూ గుర్తుంచుకోండి.... ఎన్నికలు వచ్చాయి కాబట్టి ప్రతిపక్షాలు ఇక్కడికి వచ్చి అబద్దాలు చెబుతున్నాయన్నారు. నెరవేర్చలేని మేనిఫెస్టోను తీసుకొచ్చి ప్రజలను ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. బూటకపు వాగ్దానాలతో మోసం చేయడానికి వస్తున్న టీడీపీకి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. మళ్లీ ఇంటి వద్దకే పథకాలు రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి, మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

భారీ మెజారిటీ అందిస్తాం

ఈ ప్రచారంలో భాగంగా ఆయన తాళ్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు, శిరసనంబేడు గ్రామాల్లో పర్యటించారు. ఆయనకు మంగళహారతులిచ్చి, గజ మాలలతో స్వాగతించారు. నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో పెళ్లకూరు మండలం నుంచి భారీ ఆధిక్యాన్ని సంజీవయ్యకు కానుకగా ఇస్తామని డీసీసీబీ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా మండలం నుండి 10వేలకు పైగా మెజారిటీని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాల సోమశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పాలూరు మహేంద్రరెడ్డి, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, నాయకులు శేఖర్‌రెడ్డి, బాలసుబ్రమణ్యం, వీరకుమార్, చక్రపాణి, గోపాల్, చంద్రయ్య, చంద్రబాబు, మోహన్, రమణయ్య, రవీంద్ర, మునిరాజా, రాఘవరెడ్డి, లింగమనాయుడు, కరుణాకర్‌రెడ్డి, హరిబాబురెడ్డి, చెంగయ్య, జితేంద్ర, బాలు, మురళి, కృష్ణయ్య, కుమారస్వామి, వినోద్‌కుమార్‌రెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో జగనన్న వీరాభిమానులు

సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి మండలంలోని 17పంచాయతీల్లో ఎన్నికల ప్రచా రం చేశారు. ఇందులో పునబాక గ్రామానికి చెందిన మురళి, కృష్ణయ్య, కుమారస్వామి సీఎం జగన్‌పై తమ వీరాభిమానాన్ని చాటుకున్నారు. మోటారుబైక్‌లకు వైఎస్సార్ సీపీ జెండాలు కట్టి ప్రచారంలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే జగనన్నకు అండ

ఓజిలి: నవరత్న పథకాలే జగనన్న గెలుపునకు అండగా నిలుస్తాయని కుందాం పీఏసీఎస్ అధ్యక్షులు ఎద్దల రాజారామిరెడ్డి అన్నారు. మండలంలోని కుందాం గ్రామంలో ప్రచారం చేశారు. సర్పంచ్ ఎద్దల కనకదుర్గారమణి, ఏఎంసీ డైరెక్టర్ పాకనాటి ప్రవీణ పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

దొరవారిసత్రం,: ప్రతి కుటుంబంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందించాలంటే జగనన్నకే సాధ్యం అవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని వేణుంబాకం, రాజుపాళెం, సిద్ధాపురం, ఏకొల్లు, పాళెంపాడు, కుప్పారెడ్డిపాళెం, దొరవారిసత్రం గ్రామాల్లో స్థానిక మండల పార్టీ కన్వీనర్ ఈశ్వరకవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయా లని అభ్యర్థించారు. ప్రచారంలో జెడ్పీటీసీ రమేష్, కో–ఆప్షన్ సభ్యుడు, మౌళ, నాయకులు మునస్వామినాయుడు, సుబ్బాన్, అనిల్‌కుమార్, రమణారె డ్డి, బాబులు, సురేష్‌రెడ్డి, గోపిరెడ్డి, మధురెడ్డి, మణి, శివారెడ్డి, పురుషోత్తం, మస్తాన్‌బాబులు పాల్గొన్నారు.

జగనన్న కోసం జనం సిద్ధం

నాయుడుపేటటౌన్: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిను మరోసారి సీఎం చేసుకునేందుకు జనం సిద్ధం అని వైఎస్సార్ కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణ పరిధిలోని జువ్వలపాళెం రోడ్డుపై పార్టీ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ, నాయకులు కలికి మాధవ రెడ్డి, తంబిరెడ్డి మధుసూదన్ రెడ్డి, టీఎంఆర్ సంస్థల డైరెక్టర్ తంబిరెడ్డి మోహన్ రెడ్డి, దేవారెడ్డి విజయులు రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఒట్టురు కిషోర్ యాదవ్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బైనా మల్లి కార్జున రెడ్డి, కటకం జయరామయ్య, గంధవళ్లి సిద్దయ్య, పార్టీ ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి, అన్నమేటి చంద్రా రెడ్డి, కావేరిపాకం అశోక్, పట్టుకోట రఘు, మెస్ భాస్కర్ రెడ్డి, బాబు, ముత్యాల రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం

తడ: మండలంలో ఎవరికి వారే స్వచ్ఛందంగా ఆయా గ్రామాల్లో ఫ్యాను గుర్తుకు ఓటేద్దామంటూ ప్రచారం సాగిస్తున్నారు. పార్టీ మండల కన్వీనర్ కే ఆర్ముగం, ఎంపీపీ కే రఘురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డితోపాటు మండల నాయకులు జగనన్నను మరోసా సీఎం చేసుకుందామంటూ ప్రచారం సాగిస్తున్నారు.



నాయుడుపేట: వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సంజీవయ్య



ఓజిలి: కుందాంలో ప్రచారం చేస్తున్న రాజారామిరెడ్డి, ప్రవీణ



డీవీ సత్రం: సిద్ధాపురంలో కరపత్రాలు అందజేస్తున్న దువ్వూరు, నాయకులు



పెళ్లకూరు : ప్రజలకు ఫ్యాన్ గుర్తు చూపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య



తడ కుప్పంలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం